ప్రతి సమస్యకు నాణ్యమైన పరిష్కారం

విశాలాంధ్ర - కాకినాడ : ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన ప్రతి ఒక్క సమస్యకూ నాణ్యమైన పరిష్కారాన్ని అందిస్తామని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జె. వెంకటరావు చెప్పారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో జగనన్నకు చెబుదాంలో భాగంగా సోమవారం డయల్ యువర్ కమిషనర్, స్పందన కార్యక్రమాలు నిర్వహించారు. అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు, వివిధ విభాగాధిపతులతో కలిసి ఆయన ప్రజల నుంచి వచ్చిన వినతులు స్వీకరించారు. పారిశుద్ధ్యం, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాలకు సంబంధించి డయల్ యువర్ కమిషనర్‌కు 9, స్పందనకు 4 దరఖాస్తులు అందజేశారు. ఆ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ జె వెంకటరావు అక్కడే ఉన్న అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆర్థికపరమైన, న్యాయపరమైన అంశాలు మినహా ప్రతి ఒక్క సమస్యనూ సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎస్ఈ పి సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీ చరణ్, స్మార్ట్ సిటీ ఎస్ఈ వెంకటరావు, డిసిపి హరిదాస్, ఏసీపీ నాగశాస్త్రులు, మేనేజర్ కర్రి సత్యనారాయణ, ఈఈ మాధవి, టిపిఆర్ఓ మానే కృష్ణమోహన్, ఏవో శిరీష్, పలువురు సూపరింటెండెంట్ లు పాల్గొన్నారు.

దరిశి చెంచయ్యను యువత ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర - కాకినాడ : కాజులూరు మండలం జగన్నా థగిరి గ్రామానికి చెందిన పోలి శెట్టి రామకృష్ణ (పాటల కృష్ణ) భార్య కీశే పోలిశెట్టి అమ్మాజి ప్రథమ వర్ధంతి సమావేశం జరి గింది. ఆ సందర్భంగా పోలిశెట్టి అమ్మాజీ స్మారక వేదిక ఏర్పాటు చేసి, మొదటి ప్రచురణగా ఏకైక గదర్ పార్టీ తెలుగు వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు దరిశి చెంచయ్య స్వీయ చరిత్ర 350 పుటల మహాగ్రంథం "నేనూ, నా దేశం" పునర్ము ద్రించి 6వ ముద్రణగా ప్రము ఖులు ఆవిష్కరించారు. ప్రజానాట్య మండలి వారిచే "కలిసుంటే.." అనే నాటిక, సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం జరిగిన సభలో, ముఖ్య అతిథిగా విచ్చేసిన మానవ హక్కుల వేదిక నేత అనురాధ మాట్లాడుతూ గదర్ ఉద్యమ స్ఫూర్తిని నేటి పరిస్థి తుల్లో కాపాడుకోవాలని అన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు డాక్టర్ చెలికాని స్టాలిన్ ఇంతటి బృహత్తర ప్రచురణ కార్యక్రమం తీసు కున్న పోలిశెట్టి అమ్మాజి స్మారక వేదికనూ, భార్య స్మృతిలో దరిశి చెంచయ్య మహత్తర గ్రంథాన్ని నేటి యువతకి అందించాలనే ఆశయంతో ప్రచురించిన పోలిశెట్టి రామకృష్ణను పలు వురు అభినందించారు. జాహ్నవి సాంస్కృతికసంస్థ కన్వీనర్ కట్టాకృష్ణారావు, అద్దేపల్లి సాహిత్య వేదిక కన్వీనర్, కవి, రచయిత అద్దేపల్లి ప్రభు, రచయిత, అనువాదకులు డాక్టర్ సూర్య ప్రకాశరావు, తదితరుల ప్రసంగాలు సభికుల్ని ఆకట్టు కున్నాయి. చెంచయ్య మహిళా పక్షపాతానికి చిహ్నంగా ఆయన స్వీయ చరిత్ర పోలిశెట్టి అమ్మాజి కుమార్తెల చేతులమీదుగా ఆవిష్కరించారు. సుమారు 200 మంది విద్యార్థులు, మహిళలు దూర ప్రాంతాల నుండి వచ్చిన ప్రజాసంఘాల అభిమానులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరికీ చెంచయ్య స్వీయచరిత్ర పుస్తకం అందించారు. సామాజిక వేత్తలు యర్రంశెట్టి కొండ, కాకర్లపూడి గాంధీరాజు, శెట్టి సోమేశ్ తదితరుల నిర్వహణలో రాష్ట్ర మానవ హక్కుల వేదిక నేత ఏడిద రాజేష్, తెలంగాణ ప్రజానాట్యమండలి ఇన్‌చార్జి రాజేశ్వరరావు, రైతుకూలీ సంఘం నేత నాగరాజు, ఉపాధ్యాయ సంఘం నాయకులు సిరాజ్, విద్యార్థి నాయకులు భీమశంకరం, సిద్ధూ, వామపక్ష నేతలు చీకట్ల వెంకటేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయ నాయకుడు చిక్కం రాజయ్య, విశ్రాంతి ఉద్యోగుల నేత మేడిశెట్టి శ్రీరాములు, ప్రజా వైద్యులు జిసి డా పట్టాభిరామయ్య, కార్మిక నాయకుడు పెదిరెడ్డి రాము, పుస్తకం గ్రూప్ సంఘ నేత పెద్దింశెట్టి రాము, సాహితీ స్రవంతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గ.నా.రా. తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ అభ్యర్థిత్వాన్ని టీడీపీకే ఇవ్వాలి

విశాలాంధ్ర - పి గన్నవరం : టీడీపీ, జనసేన రాజకీయ పొత్తులలో భాగంగా పి గన్నవరం అసెంబ్లీ అభ్యర్థిత్వాన్ని టీడీపీకే ఇవ్వాలని ఆ పార్టీ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు పి గన్న వరంలోని టీడీపీ కార్యాలయం వద్ద ఆయన నియోజకవర్గ టీడీపీ ఎస్సీ నాయకులతో సమావేశం నిర్వహించారు. టీడీపీకి కట్టుబడి ఉన్న స్థానిక నాయకులకే అసెంబ్లీ అభ్యర్థిత్వాన్ని ఇవ్వాలని తామంతా తీర్మానించుకున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని తెలుగుదేశం పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి గన్నవరం గ్రామ సర్పంచ్ బొండాడ నాగమణి, టిడిపి ఎస్సీ నాయకులు నేదునూరి వీర్రాజు, పెదపూడి రాము, చుట్టగుళ్ల కిషోర్, నక్క సత్యనారాయణ, జాలెం సుబ్బారావు, చిన్నం బాల విజయరావు, పెదపూడి శ్రీను, జల్లి బాలరాజు, బదుగు జోగేష్, మంద రాజేష్, కాకర శ్రీనివాస్, గోగి రమేశ్, నాగబత్తుల సుబ్బారావు, మోతా వేంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఐసర్ లారీ దగ్ధం

విశాలాంధ్ర - చాగల్లు : మండల కేంద్రం చాగల్లులో డిస్టలరీ ఫ్యాక్టరీ సమీపంలో సోమవారం వాటర్ సర్వీసింగ్ సెంటర్ వద్ద ద్రాక్ష సరఫరా చేసే ఖాళీ ట్రేల ఐ సర్ లారీ దగ్ధం అయ్యింది. సర్వీసింగ్ సెంటర్ సమీపంలో ఉండడంతో పెను ప్రమాదం తప్పింది. మంటలు అంటుకోగానే సర్వీసింగ్ సిబ్బంది అప్రమత్తమై మంటలు ఆర్పి వేశారు. సంఘటనా స్థలానికి కొవ్వూరు అగ్నిమాపక సిబ్బంది చేరుకున్నారు. ఐసర్ లారీ చాగల్లు గ్రామానికి చెందిన తోట శ్రీనివాస్‌కు చెందినదిగా గుర్తించారు. ప్రమాదం ఎలా జరిగింది అనేదానిపై పూర్తి సమాచారం అందాల్సి ఉంది.

యువత భవిష్యత్తుకు చంద్రబాబే గ్యారెంటీ

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : ఆంధ్రరాష్ట్రం ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే యువత భవిష్యత్‌కు గ్యారెంటీ ఉంటుందని శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. కపిలేశ్వరపురం మండలం, టేకి గ్రామంలో 1వ రోజు "బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారంటీ" కార్యక్రమంలో మేడిశెట్టి వెంకటరమణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సోమవారం టిడిపి శ్రేణులతో కలసి టేకిలో ఎమ్మెల్యే ఇంటింటికీ పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డిని గద్దెదించి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేస్తే యువత భవిష్యత్తు గ్యారెంటీ దొరుకుతుందని అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో వ్యవస్థలన్నీ నాశనం అయ్యాయని, కొత్త పరిశ్రమలు రాకపోగా ఉన్న పరిశ్రమలు వేరే రాష్ట్రానికి వెళ్లిపోయాయని అన్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు రావాలంటే చంద్రబాబు లాంటి సమర్థుడైన నాయకుడిని ముఖ్య మంత్రిగా ఎన్నుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ రెడ్డి ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి శ్రీనివాస్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు గుడాల జయ బాబు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి చింతపల్లి రామకృష్ణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

16న గ్రామీణ సమ్మెకు తరలిరండి

విశాలాంధ్ర - పెరవలి : కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈనెల 16న తలపెట్టిన గ్రామీణ సమ్మెను రైతులు వ్యవసాయ కూలీలు జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు పిలుపునిచ్చారు. సోమవారం పెరవలి మండలం ముక్కామల అన్నవరప్పాడు, ఖండవల్లి, కానూరు, తదితర గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ,రైతు సంఘం ఆధ్వర్యంలో రైతుల, వ్యవసాయ కూలీల ఇళ్ల వద్దకు వెళ్లి కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి. నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి. కొండలరావు మాట్లాడుతూ ఈనెల 16న తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా బ్యాంకులు, పోస్టాఫీసులు, ఎల్ఐసి లు తదితర కేంద్ర సంస్థలన్నీ స్వచ్ఛందంగా మూసివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పెరవలి మండలం కార్యదర్శి సిహెచ్ శ్రీనివాస్, ముక్కామల కార్యదర్శి ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు లక్ష్మణ్, నాగేశ్వరరావు, రైతు సంఘం నాయకులు పుల్లయ్య, సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

కోనసీమ రైల్వే ప్రాజెక్ట్‌కు రూ. 50 కోట్లు

ముఖ్యమంత్రి జగన్‌కు జేఏసీ అభినందనలు

విశాలాంధ్ర - అమలాపురం : కోటిపల్లి నర్సాపురం రైల్వే లైన్ పనులకు రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.50 కోట్లు కేటాయించటమే గాక స్థల సేకరణకు ఆదేశాలు ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డికి కోనసీమ జేఏసీ సమావేశం హర్షం వ్యక్తంచేశారు స్థానిక జేఏసీ కార్యాలయంలో ఛైర్మెన్ వి దివాకర్ అధ్యక్షతన జరిగింది. కోటిపల్లి-నర్సాపురం రైల్వేలైన్ నిర్మాణపు పనులు పై సమీక్షించింది. కోటిపల్లి గౌతమినది వద్ద గడ్డర్స్ నిర్మాణపు పనులు ఇంకా ప్రారంభం కాకపోవడం గురుంచి విజయవాడ సౌత్ సెంట్రల్ కార్యాలయంకు ఫోన్ చేసి కన్వీనర్ బందారు రామ మోహనరావు ఆరా తీశారు. గడ్డర్స్‌కు సంబంధించిన పేపర్ వర్క్(బ్లూ ప్రింట్) రూపొందించబడుతుందని తెలిపారు. పేపర్ వర్క్ పూర్తి అవ్వగానే సంబంధిత నిర్మాణ సంస్థ పనులు ప్రారంభిస్తారని అన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా ఇటీవల 50 కోట్లు మంజూరు చేయడం కాకుండా,రైల్వే శాఖకు ఇచ్చిన హామీ ప్రకారం భూసేకరణకు చొరవ తీసుకున్నందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, గతంలో జెఏసి కార్యవర్గానికి హామీ ఇచ్చిన సజ్జల రామకృష్ణారెడ్డికి, కోనసీమ ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్‌కు అధిక మొత్తంలో నిధులు కేటాయించిన నేపథ్యంలో భూసేకరణ త్వరితగతిన పూర్తిచేసి రైల్వే శాఖకు అప్పచెప్పలని సంబంధిత అధికారులను కోరారు.

టీడీపీకి నష్టం వాటిల్లే పనులు చేయబోను

విశాలాంధ్ర - రాజానగరం,సీతానగరం : టీడీపీకి నష్టం వాటిల్లే పనులు తాను ఎన్నడు చేయబోనని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బొడ్డు వెంకట రమణ చౌదరి అన్నారు. నియోజకవర్గంలోని కోరుకొండ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల పోటీ విషయంలో పార్టీ అధిష్టానం ఆదేశాలకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు.టీడీపీ జనసేన ఉమ్మడి అభ్యర్థి పై నెలకొన్న పరిస్థితులను ప్రతిఒక్కరు గమనించాలని, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గత నెల 26న రాజానగరం సీటు జనసేన పోటీ చేస్తుందనీని చెప్పినప్ప టికీ దీనిపై టీడీపీ అధినేత నేత నుంచి సమాచారం లేదన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఇద్దరు కలిసి సీట్ల విషయం పై చర్చించి ఒక ప్రకటన చేసేవరకు తెలుగుదేశం పార్టీ క్యాడర్ క్రమశిక్షణతో ఉండాలని కోరారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారం లోకి రావడమే తన అజెండా అని దానికి సైనికుడిలా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానని,అందుకు అందరు సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం రాజానగరం మండలం లోని వివిధ గ్రామాల్లో పర్యటించి నాయకుల్లో జోష్ నింపారు. పలువురిని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గంగిశెట్టి చంటిబాబు, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు కందుల రాయుడు,అధికార ప్రతినిధి నూనె వెంకన్న, తోటకూర నాగేశ్వరరావు, తనకాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం జగన్‌కే సాధ్యం

విశాలాంధ్ర - నిడదవోలు : గ్రామాల అభివృద్ధి తో పాటు ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు జరగాలంటే ఒక్క జగన్‌కే సాధ్యమని నిడదవోలు శాసనసభ్యులు జి.శ్రీనివాస్ నాయుడు అన్నారు. నిడదవోలు మండలం సమిశ్రగూడెంలో రూ.1.70 కోట్ల వ్యయంతో పూర్తిచేసిన అభివృద్ధి పనులను అయన ప్రారంభించారు.రూ.40.00 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయ-2 భవనాన్ని,రూ.21.80 లక్షల వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్ర-2 భవనాన్ని,రూ.40.00 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయ-1 భవనాన్ని,రూ.21.80 లక్షల వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్ర-1 భవనాన్ని, రూ.23.80లక్షల వ్యయంతో నిర్మించినడా.వైయస్ఆర్.విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాన్ని శ్రీనివాస్ నాయుడు ప్రారంభించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో రూ.22.20 లక్షల వ్యయంతో నిర్మించిన మొదటి అంతస్తు భవనం లోని సమావేశ మందిరాన్ని, జడ్పిటిసి ప్రత్యేక కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దేశభత్తుల జ్యోత్స్న ప్రియాంక అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి ప్రజలకు అవసరమని అవి అమలు జరగాలంటే జగన్ ను మరోసారి గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ప్రజలకు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తిరుమళ్ళ భాగ్యలక్ష్మి, వైస్ ఎంపీపీలు కే ప్రభావతి,వి. రత్నకుమారి, జెడ్పీటీసీ కొయ్యే సూరిబాబు, గ్రామ వైసిపి అధ్యక్షులు గజ్జరపు శ్రీ రమేష్, ఎంపీడీవో జేఏ ఝాన్సీ, ఏవో గుత్తుల సత్యనారాయణ ,యాళ్ళ రామారావు, పులుమంతుల రామారావు, నాగిరెడ్డి సత్తిపండు, దేశ బత్తుల నాగు,దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

వివాహితుడి చేతిలో మోసపోయిన యువతి

విశాలాంధ్ర - చాగల్లు : వివాహితుడి చేతిలో యువతి మోసపోయిన ఘటన చాగల్లులో జరిగింది. వివరాల్లోకి వెళితే మండలంలోని నెలటూరి గ్రామానికి చెందిన తొ ర్లపాటి సోనీ(27)ని చాగల్లు గ్రామానికి చెందిన చింతపల్లి వెంకటేశ్వరరావు ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి శారీరకంగా లోబర్చుకుని ఇప్పుడు పెళ్లి చేసు కోనని మోసం చేశాడని చాగల్లు పోలీసులకు సోనీ సోమవారం ఫిర్యాదు చేయగా చాగల్లు ఎస్సై పి. నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఈనాం భూ రికార్డుల పరిశీలన

విశాలాంధ్ర- పెరవలి : మండలంలోని కానూరు అగ్రహారం గ్రామం ఇనాం గ్రామం అయి ఉన్నందున సోమవారం గ్రామ భూ రికార్డులను తయారు చేసే నిమిత్తం రెవెన్యూ అధికారులు ఎంజాయ్మెంట్ సర్వే జరిపి లబ్ధిదారులను భూమి మీద అనుభవంలో ఉన్న రైతుల వివరములను ఆగ్రామ సచివాలయం వద్ద గ్రామ సభ నిర్వహించారు. ఈసభ ద్వారా గ్రామస్థులకు, రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సమస్యల్ని పరిష్కరిస్తా : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కొవ్వూరు : పట్టణంలో మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వైసిపి కొవ్వూరు నియోజక వర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. రాజీవ్ కాలనీలో తలారి వెంకట్రావు పర్యటించారు. కాలనీలో రోడ్లు డ్రైనేజీ తాగునీరువంటి సమస్యలను తల వెంకటరావు దృష్టికి మత్స్యకారులు 30 ఏళ్ల క్రితం ఏర్పడిన మత్స్యకారుల కాలనీ రాజీవ్ కాలనీలో నేటికీ అనేక సమస్యలు తాండవిస్తున్నాయని తలారి దృష్టికి తీసుకువచ్చారు. రాజీవ్ కాలనీలో మత్స్యకారులను కలిసి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తామని తలారి వెంకట్రావు వారికి హామీ ఇచ్చారు. తలారి వెంకట్రావు వెంట పట్టణ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ స్థలాల ఆక్రమణలపై దృష్టి సారించరా?

-అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించిన కౌన్సిల్
-వాడివేడిగా పెద్దాపురం మున్సిపల్ సమావేశం

విశాలాంధ్ర - పెద్దాపురం : పట్టణంలో మున్సిపల్ స్థలాలు ఆక్రమణలకు గురైనా అధికారులు నిర్లక్ష్యం తగదని, గతంలో ఎన్నిమార్లు చెప్పిన మున్సిపల్ అదాయంపై ఎందుకు దృష్టి సారించరు అంటూ కౌన్సిల్ సభ్యులు మండిపడ్డారు. పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం సోమవారం మున్సిపల్ చైర్పర్సన్ బొడ్డు తులసీమంగతాయారు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్లు విజ్జపు రాజశేఖర్, త్సలికి సత్యభాస్కర్, ముప్పన శ్యామలాంబ, ఆరెళ్లి వీర్రాఘవులు మాట్లాడుతూ పట్టణంలో అనేక చోట్ల మున్సిపల్ స్థలాలు ఆక్రమణలకు గురవుతున్నా పట్టించుకోక పోవడం పట్ల మండిపడ్డారు. ప్రస్తుతం మున్సిపాలిటీలో ఉన్న సిబ్బంది సేవలు వినియోగించుకుని మున్సిపల్ ఆదాయాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాజశేఖర్ మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డుల్లో రోడ్లు, డ్రెయిన్లు నాణ్యతాపరంగా చేపట్టాలన్నారు. స్థానిక మెయిన్ రోడ్డులో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలన్నారు. వీసీ సాయి ప్రసాద్ మాట్లాడుతూ అక్కడ షాపులన్నీ వేలం పూర్తి అయ్యి అద్దెలు చెల్లిస్తున్నారని, ఒకే ఒక్క దుకాణం ఖాళీగా ఉందన్నారు. కౌన్సిలర్ సత్య భాస్కర్ మాట్లాడుతూ అందుబాటులో ఉన్న జగ్గంపేట రోడ్డులోని పార్కును రీ ఓపెన్ చెయ్యాలని గత సమావేశంలో చెప్పిన దానిపై చర్యలు ఏమి తీసుకున్నారన్నారు. జగనన్న లే అవుట్లో లబ్ధిదారుల రిజిస్ట్రేషన్లపై దృష్టి సారించాలన్నారు. వీసీ సాయి ప్రసాద్ సమాధానమిస్తూ పార్కును అన్ని విధాల సిద్ధం చేశామని, ప్రారంభోత్సవం చేసి త్వరలోనే పార్కును అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. కౌన్సిలర్ శ్యామలాంబ మాట్లాడుతూ 23వ వార్డులో కళ్యాన వాటిక అభివృద్ధి చేస్తున్నప్పటికీ, రోడ్డుపై ఉన్న ఆక్రమణలపై ఎందుకు దృష్టి సారించడం లేదన్నారు. సత్వరమే అక్రమణలు తొలగించాలని, వార్డులో నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభించి ఆసుపత్రికి ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ పద్మావతి, మేనేజర్ జ్యోతిరాణి, డిఇఇ అదినారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదురాజు. అరి చంద్రశేఖరం మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు వాసంశెట్టి గంగ, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నడి సముద్రంలో అగ్నిప్రమాదం -బోటు దగ్ధం

రూ.25 లక్షల ఆస్తి నష్టం

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : సముద్రంపై వేటకు వెళ్లిన ఒక బోటులో మంటలు వ్యాపించి బోటు పూర్తిగా దగ్ధమైంది. ఉప్పాడకు చెందిన సూరాడ కృష్ణ బోట్లో ఆరుగురు మత్స్యకారులు మత్స్య సంపదను వేటాడేందుకు సోమవారం ఓడలరేవు సమీపానికి వెళ్లి వేటాడుతున్నారు. వేటాడుతున్న సమయంలో ఒక్కసారిగా బోటులో నుంచి మంటలు వ్యాపించాయి. ఇది గమనించిన బోటులో ఉన్న మత్స్యకారులు సముద్రంలోకి దూకి ప్రాణాలు కాపాడుకున్నట్లు మత్స్యకారులు తెలిపారు. యు కొత్తపల్లి మండలం అమీనాబాద్ రేవు నుంచి ఉప్పాడకు చెందిన రెండు బోట్లులో సుమారు 20 మంది మత్స్యకారులు వేటకు వెళ్లినట్టు తెలిపారు. ఈరెండు బోట్లు ఓడలరేవు సమీపంలో వేటాడుతుండగా సూరాడ కృష్ణ బోట్లో నుంచి మంటలు వచ్చాయన్నారు. మంటలను గమనించిన మత్స్యకారులు సముద్రంలోకి దూకి ప్రాణాలు కాపాడుకున్నట్లు తెలిపారు. బోటు కాలిపోవడంతో బోట్లో ఉన్న వలలు,ఇతర సామాగ్రి మంటల్లో కాలి బూడిద అయ్యాయి. సుమారు 25 లక్షలు ఆస్తి నష్టం వాటిల్లిందని మత్స్యకారులు తెలుపుతున్నారు. జరిగిన ప్రమాదంపై బంధువులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. నష్టం వాటిల్లిన బోటు యజమాని తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని పిఠాపురం జనసేన పార్టీ ఇన్‌చార్జితంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ కోరారు.

జగన్ అరాచకాలపై లోకేష్ శంఖారావం

విశాలాంధ్ర - కాకినాడ : జగన్, వైసీపీ నాయకుల అరాచకాలపై తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువ నాయకుడు నారా లోకేష్ శంఖారావం పూరించారు. యువ గళం పాదయాత్రలో ప్రజల సమస్యలు, వారి కష్టాలు తెలుసుకుని ప్రజలకు చేరువైన నారా లోకేష్ పాదయాత్ర చేయని జిల్లాలలో శంఖారావం పూరిస్తూ 40 రోజుల్లో సుమారు 120 నియోజకవర్గాలు కవర్ చేస్తూ ప్రజల కష్టాలు తెలుసుకుంటారని తెలుగుదేశం కాకినాడ రూరల్ సీనియర్ నాయకులు రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు తెలియజేశారు. శంఖారావం ద్వారా ప్రజల సమస్యలు ఇంట్రాక్టివ్ సెషన్స్ ద్వారా ద్వారా నోట్ చేసుకుంటారు ఇప్పటికే యువగలం ద్వారా అనేక గ్రామాలలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుని ఉన్నారు. బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ పథకాన్ని ఈ సందర్భంగా పూర్తిస్థాయిలో ప్రజల వద్దకు తీసుకెళ్లడం జరుగుతుందని డాక్టర్ చప్పిడి తెలియజేశారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

జగనన్నకు చెబుదాం-స్పందనకు 403 అర్జీలు

విశాలాంధ్ర - కాకినాడ : స్పందన కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయ స్పందన సమావేశ మందిరంలో జిల్లాస్థాయి జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, జేసీ సీవీ ప్రవీణ్ ఆదిత్య, జెడ్పీ సీఈవో ఎ శ్రీరామ చంద్రమూర్తి, డీఆర్డీఏ కె శ్రీరమణిబీ సీపీవో పీ త్రినాథ్, డీపీవో కె. భారతి సౌజన్య, కాకినాడ డీఎల్డీవో పి.నారాయణమూర్తిలతో కలిసి జిల్లాల నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి సావధానంగా సమస్యలు విని అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను సత్వరం పరిష్కరించవలసిందిగా ఆయా శాఖల అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారిచేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి మొత్తం-403 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికాశుక్లా మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ స్పందన కార్యక్రమంలో అందిన ప్రతి వినతిని సంబందిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం ఇవ్వాలన్నారు. రీ ఓపెన్ అయ్యే అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

12, 13 తేదీల్లో నిరసన

విశాలాంధ్ర - కాకినాడ : ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర సమితి నిర్ణయంలో భాగంగా గత నెల నిరవధిక సమ్మె విరమింపజేసి నప్పుడు ప్రభుత్వం ఇచ్చిన హామీలను జీవోలు రూపంలో ఇవ్వని కారణంగా ముందే హెచ్చరించినట్టుగా ఫిబ్రవరి 12, 13 తేదీలలో నిరసన కార్యక్రమం చేయమని పిలుపునిచ్చింది. దానిలో భాగంగా సోమవారం రామచంద్రాపురం మున్సిపల్ కార్యాలయం దగ్గర తమ డిమాండ్లతో ఉన్న బ్యానర్‌తో మున్సిపల్ కార్మికులు ధర్నా చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జి రాజు, జిల్లా సమితి సభ్యులు ఏ మాచరావు, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎన్‌వివి సత్యనారాయణ, వరా రాజు మరియు కార్మికులు పాల్గొన్నారు.

అధికారులకు శిక్షణ

విశాలాంధ్ర-దేవరపల్లి: రాబోవు అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు కొవ్వూరు డిఎస్పి కేసు రామారావు పర్యవేక్షణలో దేవరపల్లి బిహెచ్ఎస్ ఆర్ అండ్ విఎల్ఎం డిగ్రీ అంటే పీజీ కళాశాలలో సోమవారం కొవ్వూరు సబ్ డివిజన్ పరిధిలోని హెూంగార్డు నుండి ఏఎస్ఏ వరకు అధికారులు శిక్షణ ఇచ్చారు. పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజున పోలింగ్ తర్వాత ఎలా విధులు నిర్వహించాలో వర్క్‌షాపు నిర్వహించారు ఈ వర్క్ షాప్‌లో పోలీసు సిబ్బందికి ఎలక్షన్ కోడ్ వచ్చినప్పటినుండి వారు చేయవలసిన విధులు, ఏ పనులు చేయాలి, ఏ పనులు చేయకూడదు అనే వాటిపై సిబ్బందికి సమగ్రంగా శిక్షణ ఇచ్చారు. రాజమహేంద్రవరం నార్త్ జోన్ డిఎస్పి శ్రీనివాస్, దేవరపల్లి సీఐ కె. రామకృష్ణ ,ధవళేశ్వరం సీఐ వినయ్ మోహన్, సిఐ ఎ.శ్రీనివాసరావు, దేవరపల్లి ,గోపాలపురం ఎస్ఐలు కే శ్రీహరి రావు. సతీష్ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణా తరగతులకు కోవూరు సబ్ డివిజన్ పరిధిలో గల సిబ్బంది పాల్గొన్నారు

ప్రత్యేక రాష్ట్రంతోనే ఉత్తరాంధ్ర అభివృద్ధి

విశాలాంధ్ర - జగ్గంపేట : ప్రత్యేక రాష్ట్రం సాధన ద్వారానే ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధ్యం అవుతుందని ఉత్తరాంధ్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్ట రామారావు అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజా పార్టీ అధ్వర్యంలో ఆత్మ గౌరవ యాత్రను ఉత్తరాంధ్ర జిల్లాల్లో నిర్వహిస్తున్నారు. ఈ యాత్రలో భాగంగా కాకినాడ జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పర్యటించి సోమవారం జగ్గంపేట చేరుకున్నారు. పట్టణంలోని నాలుగు రోడ్లలో కళాకారులచే ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో గోదావరి నది, సముద్రం, ఏజెన్సీ ప్రాంతం ఉన్నా ఇక్కడ అభివృద్ధి జరగలేదన్నారు. ఉత్తరాంధ్ర ప్రజాపార్టీ వచ్చే ఎన్నికల్లో 53 అసెంబ్లీ, 8 పార్లమెంటు స్థానాల్లో పోటీ చేస్తుంది గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం పార్టీ కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు.

నోట్ పుస్తకాల అందజేత

విశాలాంధ్ర - దేవరపల్లి: దేవరపల్లి మండలం, సంగాయగూడెం గ్రామంలోని ఎం.పి.పి మెయిన్, స్పెషల్ స్కూల్స్‌కు చెందిన సుమారు 60 మంది విద్యార్థులకు సామాజిక విశ్లేషకులు,మోటి వేషనల్ స్పీకర్, కాలమిస్ట్ సుంకవల్లి సత్తిరాజు నోటు పుస్తకాలను అందచేసారు. తాను ప్రతీ సంవత్సరం తన స్వగ్రామంలోని ఈ పాఠశాలలకు మాత్రమే కాకుండా యర్నగూడెం లోని పాఠశాలలకు కూడా నోటు పుస్తకాలను పంపిణీ చేస్తున్నానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సుంకవల్లి సత్తిరాజు మాట్లాడుతూ బాలలు భావి భారతావనికి వెలుగు రేఖలని, వారిని తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులదే ప్రధాన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇరు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గంగరాజు, నాగేంద్ర, ఉపాధ్యాయులు లక్ష్మీతులసి, సుధాకర్, శివకుమార్, సుంకవల్లి సత్తిరాజు ఒక కాలమిస్ట్ గా, మోటివేటర్‌గా, దాతగా సమాజానికి పలు విధాలుగా సేవలను అందించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు.

సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం జిల్లా వ్యాప్తంగా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని సానా సతీష్ బాబు ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. కాకినాడ రూరల్ ప్రాంతంలోని వాకలపుడి గ్రామంలో వైద్య శిబిరాన్ని ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ప్రజలకు బీపీ, షుగర్, ఇతర ఆరోగ్య పరీక్షలను ఫౌండేషన్ వైద్యులు ఉచితం చేశారు. అనంతరం వారికి ఆరోగ్య పరిరక్షణ కోసం పాటించాల్సిన నియమాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని పెద్దలు చెప్పారు, అందుకే మన జిల్లా ప్రజలందరి ఆరోగ్యాన్ని కాపాడేందుకు సానా సతీష్ బాబు సారథ్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు, ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

విశాలాంధ్ర - ముదినేపల్లి : ముదినేపల్లిలో రూ.61 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు , మైక్రో ఫిల్టర్ పైప్ లైన్ నిర్మాణాలకు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు , ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ నాయకులతో కలిసి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ముదినేపల్లిలో పోలీస్ స్టేషన్ బజార్ రూ 30 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డుకు శంకుస్థాపన , మైక్రో ఫిల్టర్ పైప్ లైన్ రూ 16 లక్షలు మరో అంతర్గత సీసీ రోడ్డుకు 15 లక్షలు ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిని వైసిపి అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ బిక్షాలు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీలు చొప్పర్ల సునీత, రాచూరి రాధా, జడ్పిటిసి ఈడే వెంకటేశ్వరమ్మ, ఎంపీటీసీలు జంపాన కోటయ్య, మరీదు నాగయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా బడేటి చంటి పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-ఏలూరు: టిడిపి ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జి బడేటి రాధాకృష్ణయ్య (చంటి) పుట్టినరోజును పురస్కరించుకుని టిడిపి ఎస్సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ ఆధ్వర్యంలో మూడో డివిజన్ టిడిపి కార్యకర్తలు, పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను వ్యక్తిగతంగా కలిసి శుభాకాంక్షలు తెలుపారు. జీవితాంతం సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, రాబోయే ఎన్నికలలో ప్రజాప్రతినిధిగా విజయం సాధించి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో సయ్యద్ కరీం, షేక్ మస్తాన్, కలిదిండి సతీష్ రాజు, మద్రి ఏసు, సిరి శెట్టి నారాయణ ప్రసాద్, టిడిపి మూడవ డివిజన్ అధ్యక్షులు చనపతి రమణ తదితరులు ఉన్నారు.

రాష్ట్ర అభివృద్ధిలో వైసీపీ విఫలం

విశాలాంధ్ర- కొయ్యలగూడెం : రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో వైసీపీ ఘోరంగా విఫలం చెందిందని జనసేన పార్టీ పోలవరం నియోజకవర్గ ఇన్చార్జి చిర్రి బాలరాజు పేర్కొన్నారు. మండలంలో బయ్యనగూడెం గ్రామంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు తోట వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో జనం కోసం జనసేన కార్యక్రమాన్ని గ్రామంలో చిర్రి బాలరాజు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చిర్రి బాలరాజు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్న వైసిపి అభివృద్ధి పై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రజలను గాలికి వదిలేసిన వైసిపి ప్రభుత్వం ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా సొంత పథకాల ప్రచారానికే పరిమితం అవుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో చోడి పిండి సుబ్రహ్మణ్యం, మాదేపల్లి శ్రీను, ఏపూరి సతీష్, గొలిశెట్టి శ్రీనివాస్,సరిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ తాడేపల్లి గోపి, వంశి, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేన కుటుంబాలకు అండగా ఉంటాం

విశాలాంధ్ర- కొయ్యలగూడెం : జన సైనికులకు వారి కుటుంబాలకు పార్టీ నిత్యం అండగా ఉంటుందని జనసేన పార్టీ పోలవరం నియోజకవర్గ ఇన్చార్జి చిర్రి బాలరాజు పేర్కొన్నారు. మండలంలో రామనుజపురం గ్రామానికి చెందిన ఏటూరి వెంకాయమ్మ భర్త, కుమారుడు అకాల మరణం చెందడంతో వారి కుటుంబ సభ్యులకు చిర్రి బాలరాజు, మండల పార్టీ అధ్యక్షుడు తోట వీర వెంకట సత్యనారాయణ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సంతాపం తెలియజేశారు. 6నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సుంకర రాజేష్, ఉపసర్పంచ్ సోమిశెట్టి మధు, గ్రామ పార్టీ నాయకులు కోనే శివ,అడప కిషోర్, కొనే బాలకృష్ణ, అడప మునిష్, సుంకర చందు, బొర్రా సతీష్, యార్లగడ్డ శ్రీను, బందారు కిట్టు, తదితరులు పాల్గొన్నారు.

బాబు భవిష్యత్తు పత్రాలు పంపిణీ

విశాలాంధ్ర - కైకలూరు : కైకలూరు మండలం కైకలూరు లో తెలుగుదేశం పార్టీ - జనసేన పార్టీల పర్యవేక్షణలో మండల టిడిపి అధ్యక్షులు పెన్మెత్స త్రినాథ్ రాజు,క్లస్టర్ పోలవరపు లక్ష్మీ రాణి ఆధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు, కొణిదెల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో 2024లో తెలుగుదేశం పార్టీ - జనసేన పార్టీ ప్రభుత్వం ఏర్పడడంతో ప్రతి కుటుంబానికి వర్తించే సంక్షేమ పథకాలు బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ హామీ పత్రాలను అందించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పెన్మేత్స వెంకటేశ్వరరాజు(వెంకట్ - కలిదిండి),మాజీ జడ్పీటిసి బొమ్మనబోయిన విజయలక్ష్మీ, జిల్లా టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు కోట కోటీ లింగం బాబు(కె.కె.బాబు),పట్టణ టిడిపి అధ్యక్షులు యమ్.డి.జానీ,తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,మండల టిడిపి ఉపాధ్యక్షులు యమ్.డి.ఉస్మాన్, మార్కెట్ యార్డు కమిటీ మాజీ డైరెక్టర్ సయ్యద్ భాషిద్,లక్కింశెట్టి మోహన్,మండల తెలుగుమహిళా కార్యదర్శి శీలం కృష్ణవేణి,శివ,నున్న సాయి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీని భూస్థాపితం చేద్దాం

విశాలాంధ్ర - ఉంగుటూరు : రాబోయే ఎన్నికల్లో జనసేన,టీడీపీ లను గెలిపించి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని ఉంగుటూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పత్సమట్ల ధర్మరాజు అన్నారు. జనసేన కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉంగుటూరు మండలం బొమ్మిడి గ్రామంలో పర్యటించారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మహిళలు హారతులతో, యువకులు పూలతో ధర్మరాజు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ధర్మరాజు మాట్లాడుతూ జనసేన - టీడీపీల ఉమ్మడి ప్రభుత్వాన్ని స్థాపించేందుకు అందరూ కృషి చేయాలని కోరారు. తొలుత గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ధర్మరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు పంది రాంబాబు, జనసేన నాయకులు మద్దాల ఉమ,మద్దాల వాసు, యాతం పండు, కాకర్ల గంగాధరరావు, బసవ నాని, యాతం నారాయణ గ్రామ జన సైనికులు,బీజేపీ, టీడీపీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

ఎన్ని పార్టీలు కలిసి వచ్చినా జగన్‌ను ఏమీ చేయలేరు

విశాలాంధ్ర- భీమవరం టౌన్ : సింహం సింగిల్‌గానే వస్తుందని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సింహం లాంటివారని, ఎన్ని పార్టీలు కలిసి వచ్చినా ఏమి చేయలేరని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ స్పష్టం చేశారు.భీమవరం మండలం మండల పరిధి.కొవ్వాడ గ్రామానికి చెందిన క్షత్రియ యూత్ ఉద్దరాజు రాజేష్ వర్మ ఆధ్వర్యంలో సుమారు వందమంది సోమవారం ఎమ్మెల్యే కార్యాలయంలో వైసిపిలో చేరారు.ఈ సందర్భంగా గ్రంధి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ ప్రజలందరి సహకారంతో మరోసారి ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఒంటరిగా పోటీ చేసి ఓడించలేక అన్ని పార్టీలు కలిసి ఏకమై పోటీ చేయడానికి సిద్ధపడుతున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీపేరిచర్ల విజయ నరసింహారాజు, జడ్పిటిసి కాండ్రేగుల నరసింహారావు, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పంట నమోదు తప్పనిసరి

విశాలాంధ్ర-వీరవాసరం: సాగు కాలంలో ప్రభుత్వ పథకాలు లబ్ధి అందాలంటే పంట నమోదు తప్పనిసరి అని మండల వ్యవసాయ అధికారి బిన్సిబాబు తెలిపారు. మండలంలో 2023-24 దాళ్వా పంటకు సంబంధించి ఈ - క్రాప్ బుకింగ్ జరుగుతుందని, మండలంలో పూర్తి వరి సాగు విస్తీర్ణం 11,500 ఎకరాలు కాగా ఇప్పటి వరకు 10,800 ఎకరాలలో (69 శాతం) పంట నమోదు ప్రక్రియ పూర్తి అయ్యినట్లు ఆమె తెలిపారు. ఈ నెల 15 వ తేదీ నాటికి ఈ - క్రాప్ నూరు శాతం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఈ - క్రాప్ లో పంట నమోదు చేయించుకున్న ప్రతి రైతు తప్పని సరిగా ఈ-కెవైసి చేసుకోవాలని తెలిపారు. రైతులకు కావాల్సిన యూరియా, కాంప్లెక్స్ ఎరువులు రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో ఉంచామని ఏవో తెలిపారు.

సార్వత్రిక ఎన్నికల్లో జనసేన ప్రభంజనం ఖాయం

విశాలాంధ్ర-టి నరసాపురం: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ ప్రభంజనం ఖాయం అని జనసేన పార్టీ పోలవరం నియోజకవర్గం ఇన్చార్జ్ చిర్రి బాలరాజు అన్నారు. తెడ్లం గ్రామంలో తెలుగు దేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం జనసేన పార్టీ మండల అధ్యక్షులు అడపా నాగరాజు అధ్యక్షతన సోమవారం నిర్వహించ బడింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బాలరాజు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో జనసేన ,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి ఉమ్మడి ప్రభుత్వాన్ని ఏర్పాటుకు కృషి చేయాలని తెలిపారు. టికెట్ ఎవరికి వచ్చిన ఒకరికొకరు సమన్వయంతో పని చేసుకోవాలని కోరారు. వైసీపీ నాయకులు ఓటమి భయంతో పుకార్లు సృష్టిస్తున్నారని ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన ఏలూరు జిల్లా కార్యదర్శి కరాటం సాయి, కార్యదర్శి గడ్డమడుగు రవి కుమార్, దిరిశాల బ్రహ్మంగారు, సంజయ్, దామోదర్ చౌదరి, తెలుగు దేశం పార్టీ నాయకులు బండి శ్రీనివాసరావు, గంద్ర కృపాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటు వజ్రాయుధం

విశాలాంధ్ర-పాలకొల్లు: ఓటు వజ్రాయుధం అని, ప్రతి పౌరుడు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు డా. శిరిగినీడి రాజ్యలక్ష్మి అన్నారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో నూతనంగా ఓటు హక్కు వచ్చిన యువతకు ఓటు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగాడా. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు యువత మీదే ఆధారపడి ఉందన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కు ను తన సంక్షేమం గురించి ఆలోచించే నాయకుడికి కాకుండా అహర్నిశలూ ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే నాయకుడికి వినియోగించు కోవాలన్నారు. రాష్ట్రం ఐదేళ్లలో 30 ఏళ్ళు వెనక్కి వెళ్ళిందని, మహిళలకు రక్షణ మృగ్యమైందని, దళితులకి న్యాయం అందని ద్రాక్ష అయిందని, ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, విచ్చలవిడిగా లభ్యమవుతున్న గంజాయి యువత శక్తిని నిర్వీర్యం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వల్లూరి మాధురి, బండి స్వర్ణలత, సుంకర రాజకుమారి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి, జనసేన కూటమిదే విజయం

విశాలాంధ్ర- నరసాపురం: రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ విజయం సాధిస్తాయని శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఎ షరీఫ్ అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్వేలన్నీ తెలుగుదేశం జనసేన పార్టీలకు అనుకూలంగా చెప్పాయని, 125 సీట్లకు పైగా విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం పై అన్ని వర్గాలు గుర్రుగా ఉన్నాయని, ప్రభుత్వ వ్యతిరేకత మా పార్టీ విజయానికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నరసాపురం నియోజవర్గం సంబంధించి ఇరు పార్టీలు నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు,ఇంకా ఎవరు పేరు ప్రకటించలేదని అధినాయకులు తీసుకునే నిర్ణయానికి పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ ఇంచార్జ్ పోత్తూరిరామరాజు, నియోజకవర్గ టిడిపి నాయకులు కొవ్వలిఫౌండేషన్ చైర్మన్ టీడీపీ సీనియర్ నాయకులు కొవ్వలి రామ్మోహన్ నాయుడు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కామయ్యపాలెం పీహెచ్సీలో విచారణ

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : గత సంవత్సరం ఆరు నెలలు కాలంలో కామయ్యపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది వివాదం చోటుచేసుకుంది సోమవారం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ఎం. నాగేశ్వరరావు విచారణ చేపట్టారు. హెల్త్ సూపర్వైజర్, ఎం ఎల్ టి ల మధ్య వివాదం చోటుచేసుకుంది. విచారణ నిమిత్తం ఇరువురిఅప్పటి డ్యూటీలో ఉన్న సిబ్బంది రాతపూర్వకంగా నివేదిక తీసుకుని రాజమండ్రి రీజినల్ డైరెక్టర్ కి నివేదిక ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ విచారణలో వైద్యులు హేమలత చంద్రశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను తక్షణం పరిష్కరించాలి

విశాలాంధ్ర- కొయ్యలగూడెం : ప్రజా ప్రతినిధులు విన్నవించుకున్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని మండపరిషత్ అధ్యక్షుడు గంజిమల రామారావు పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద సోమవారం సర్వసభ్య సమావేశం ఎంపీడీవో కే అశోక్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఎంపీటీసీలు మండలంలో నూతనంగా నిర్మిస్తున్న సచివాలయాలను త్వరగా పూర్తి చేయాలని, మండలంలో అన్ని గ్రామాలలో డ్రైనేజీ సమస్య ఎక్కువగా ఉన్నదని ప్రజా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి అధికారులంతా సహాయ సహకారాలు అందించాలని, ప్రజా ప్రతినిధులు చెప్పే సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పలు అభివృద్ధి కార్యక్రమాలకు మండల పరిషత్ నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు దాసరి శ్రీలక్ష్మి,వైస్ ఎంపీపీ లు తుమ్మలపల్లి గంగరాజు, మట్ట వనజాక్షి, టి ఎన్ స్నేహన్, గ్రామ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.



నోడల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

విశాలాంధ్ర-భీమవరం: సోమవారం స్థానిక జిల్లా కలెక్టర్ వశిష్ట సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఎన్నికలలో నోడల్ అధికారులకు అప్పగించిన బాధ్యతలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిఓ, ఏపీవో, సహాయ సిబ్బంది వివరాలను ఆన్ లైన్ డేటా ఎంట్రీ ప్రక్రియను వారం రోజుల్లో పూర్తి చేయించుటకు డి డి వో లు బాధ్యత వహించాలని ఆదేశించారు. ఎన్నికల విధులు నిర్వహణలో ఏ ఒక్కరికీ మినహాయింపు వుండదన్నారు. పోలింగ్ విధులు నిర్వహించే పోలింగ్ అధికారులకి, సిబ్బందికి త్వరలో పోలింగ్ ప్రక్రియ పై వర్క్ షాపు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొదటి మీటింగు అర్ ఒ లతో రెండో మీటింగు ఈ అర్ ఒ లతో మూడో మీటింగు ఎఈ అర్ ఒ ల తో ఉంటుందని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్, ట్రాన్సిట్ స్ట్రాంగ్ రుమ్ ల విషయంలో జాగ్రత్త వహించాలన్నారు. ఎన్నికల పరిశీలకులు అడిగే సమాచారాన్ని అందజేయుటకు సంబంధిత అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. నోడల్ అధికారులు వారికి అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి ఎన్నికల విజయవంతానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా రెవిన్యూ అధికారి బి.శివనారాయణ రెడ్డి, జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు, డిపిఆర్ఓ టి.నాగేశ్వరరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్. వెంకటేశ్వర రావు, ఆర్టీసి డిపిటివో ఏ. వీరయ్య చౌదరి, జిల్లా రవాణా శాఖ అధికారి టి. ఉమామహేశ్వరరావు, డ్వామా పిడి యం.ప్రభాకర రావు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా.కె మురళీ కృష్ణ, జిల్లా ఆర్ అండ్ బి శాఖ అధికారి బి.లోకేశ్వరరావు, జిల్లా సర్వే అధికారి కె.జాషువా, డియస్ వో యస్. సరోజ, విద్యా శాఖ సంచాలకులు కె.సంధ్య, ఇన్చార్జి జిల్లా పంచాయతీ శాఖ అధికారి యం.నాగలత, ఇన్చార్జి డిఆర్డిఏ పిడి యంయస్ యస్ వేణుగోపాల్, తాడేపల్లిగూడెం డిఎస్పి డియస్ఆర్వియస్ యన్ మూర్తి, ఎక్సైజ్ సూపరింటెండెంటు గౌరీశ్వర రావు, ఎలక్షన్స్ తహశీల్దారు సి హెచ్ దుర్గా ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

16న బంద్ విజయవంతం చేయండి

విశాలాంధ్ర-దేవరపల్లి: ఈనెల 16న జరుగు బందు విజయవంతం చేయాలని ప్రగతిశీల కార్మిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే మస్తాన్ అన్నారు .దేవరపల్లి మండలం దుద్దుకూరులో కరపత్రాల ఆవిష్కరణ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. బిజెపి ప్రభుత్వం దేశాన్ని దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తూ విశాఖ ఉక్కు తో సహా అన్ని ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్ పరం చేయడానికి పూనుకున్నదన్నారు. కార్మిక వ్యతిరేక చట్టాలు, రైతు వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చి ప్రశ్నించే గొంతులను మూయిస్తూ తన మనుగడ సాగిస్తున్నదన్నారు. ఈ తరుణంలో 16వ తేదీన కార్యక్రమాన్ని కార్మికులు కర్షకులు విద్యార్థి మేధావులు కవులు కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మారాజు, రవి, రమణ, చిన్న, శంకర్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం ప్రారంభించిన పలివెల

విశాలాంధ్ర - సీతానగరం: ఎన్నికల ప్రచారం ప్రారంభించిన సి పి ఐ ఎమ్ ఎల్ ఎమ్మెల్యే అభ్యర్థి పలివెల వీరబాబు. సోమవారం మండలంలో ఉండేశ్వరపురం గ్రామంలో పలివెల వీరబాబు సార్వత్రిక ఎన్నికల ప్రచారం ప్రారంబించారు. దీనిలో భాగంగా గ్రామంలో పాదయాత్ర చేస్తూ ఇంటి ఇంటికి తిరుగుతూ బడుగు బలహీన వర్గాలకు కొండత అండగా ఉండే మా పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పలు పార్టీల వైఫల్యాలను తెలియజేస్తూ రాజానగరం నియోజకవర్గంలో సీతానగరం, కోరుకొండ, రాజానగరం మండలాల్లో గ్రామ గ్రామాన పాదయాత్ర చేస్తామని పలివెల వీరబాబు అన్నారు.నేటి పాలనలో ప్రజలు జీవనం సాగించలేని పరిస్థితులు ఎదుర్కొంటున్నారని, ఆ పరిస్థితుల గురించి తెలుసుకునేందుకు ఇంటింటికి వెళ్లి ప్రజల కష్టాలను యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడం జరుగుతుందన్నారు. రాబోయే 2024 ఎన్నికల్లో సిపిఐ ఎంఎల్ పార్టీ తరపున రాజానగరం నియోజకవర్గం నుంచి ప్రత్యక్షంగా పోటీ చేయడం జరుగుతుందని అందుకు రాజానగరం నియోజకవర్గ ప్రజలంతా సహకరించాలని విజ్ఞప్తి కోరారు. నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు,డ్రైనేజి నిర్మాణాలు,పుంత రోడ్లు ప్రధాన రహదారులు నేటికీ అస్తవ్యస్తంగానే ఉన్నాయని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు నందమూరి చిట్టి స్వామి,సిపిఐ ఎంఎల్ నాయకులు,కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఈశ్రమ బీమాను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - రాజానగరం : కార్మికులు,కర్షకులు,డ్రైవర్లు కోసం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అందిస్తున్న ఈశ్రమ భీమా కార్డులతో ధీమాగా ఉండవచ్చునని టీడీపీ బీసీ సాధికార కమిటీ రాష్ట్ర డైరెక్టర్ వంక మల్లిఖార్జున స్వామి(మల్లీబాబు),శ్రీ లక్ష్మి గణపతి ఆటో యూనియన్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని దివాన్ చెరువు గ్రామంలో 150 మంది కార్మికులకు ఈ శ్రమ భీమా కార్డులు సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన రాజమహేంద్రవరం 3,4 సర్కిల్ లేబర్ ఇన్స్పెక్టర్లు విజయ్ ప్రకాష్, లలిత కుమారి చేతులు మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా లేబర్ ఇన్స్పెక్టర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అందించిన ఈ శ్రమ ఇన్సూరెన్స్ ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.లబ్ధిదారులు వద్ద ఎటువంటి రుసుం లేకుండా జీవితకాలం రెన్యువల్ చేయనవసరం లేకుండా భీమా సదుపాయం కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు చిలకసాని రాంబాబు, కోశాధికారి వంక మల్లిబాబు,సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం ఏర్పాటు

విశాలాంధ్ర-నల్లజర్ల : నల్లజర్ల మండలం నల్లజర్ల ఏ కే ఆర్ జి క్యాంపస్‌లో లయన్స్ క్లబ్ దూబచర్ల, పి.ఎ.ఆర్.డి ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ నల్లజర్ల శాఖ ఆధ్వర్యంలో ఏలూరు ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఏ కే ఆర్ జి సెక్రటరీ వడ్లమూడి రామారావు ప్రారంభించారు. ఈ శిబిరంలో 23 మంది రక్తదానాన్ని ఇచ్చినట్టు క్లబ్ అధ్యక్షులు కెల్లా వాసు, క్యాంపు ఆర్గనైజర్ అంబటి శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నల్లజర్ల శాఖ అధ్యక్షులు ఎండి ఇలియా షరీఫ్, లైన్స్ క్లబ్ డిస్టిక్ చైర్ పర్సన్ కూచిపూడి ఉదయభాస్కరరావు, తాతిన సత్యనారాయణ, కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, ప్రిన్సిపల్ పెమ్మడి రఘువీర్ వర్మ, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ పట్టికూటి శివరామ్, సోమిశెట్టి వెంకట్రావు, నల్లజర్ల రిటైర్డ్ పోస్ట్మాస్టర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎంఎఫ్ జి ఇండియా క్రెడిట్ పశు వికాస్ కార్యక్రమం

విశాలాంధ్ర-కాకినాడ: భారతదేశంలోని ప్రముఖ ఎన్‌బీఎఫ్‌సీ లలో ఒకటైన ఎస్ఎంఎఫ్ జి ఇండియా క్రెడిట్ కో. లిమిటెడ్ (గతంలో ఫుల్లర్టన్ ఇండియా క్రెడిట్ కో. లిమిటెడ్), తమ 6వ పశు వికాస్ డే (పివిడి)ని నిర్వహించింది. దేశంలో ఒకే రోజు నిర్వహించిన అతి పెద్ద పశు సంరక్షణ శిబిరమిది. ఈ శిబిరాలను 14 రాష్ట్రాల్లోని 460 కి పైగా ప్రదేశాలలో ఏకకాలంలో నిర్వహించారు 1 లక్షకు పైగా పశువులకు అవసరమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించారు. భారతదేశంలో, 8 కోట్ల కంటే ఎక్కువ కుటుంబాలు నేరుగా పాడి పరిశ్రమతో సంబంధం కలిగి ఉన్నాయి మరియు శ్రామిక శక్తిలో 70 శాతం కు మహిళలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ మహిళల కృషిని స్మరించుకునేందుకు, 6వ పశు వికాస్ దినోత్సవాన్ని 'పాడిపరిశ్రమలో మహిళలు' నేపథ్యం తో వేడుక చేసుకున్నారు. ఈ కార్యక్రమం ఈ ఎస్ జీ ఫ్రేమ్‌వర్క్‌లోని 'సామాజిక' కోణాన్ని ప్రతిబింబిస్తుంది.

అంగన్వాడీ వర్కర్ పోస్టు నియామకానికి నోటిఫికేషన్ విడుదల

విశాలాంధ్ర - పెద్దాపురం : ప్రాజెక్టు పరిధిలో పెద్దాపురం పట్టణంలో ఒక అంగన్వాడీ వర్కర్ పోస్టుకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు పెద్దాపురం ఐసిడిఎస్ సీడీపీఓ జి ఉష తెలిపారు. సోమవారం ఆమె స్థానిక విలేకర్లకు ఓ ప్రకటన విడుదల చేస్తూ అంగన్వాడీ వర్కర్ పోస్టుకు సంబంధంచి ఈ నెల 22వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. పట్టణంలోని శెట్టిపేట1 అంగన్వాడీ వర్కర్ (బీసీబీ) కేటగిరి అభ్యర్థులు దరఖాస్తుకు అర్హులన్నారు. పదవ తరగతిలో ఉత్తీర్ణులై, 35 సంవత్సరాల లోపు వయస్సు గలవారు దరఖాస్తు చేసుకోవచ్చును. ఈ నెల 22వ తేదీలోగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని సీడీపీఓ ఉష తెలిపారు.

వైఎస్ఆర్సిపికి జెడ్పీ మాజీచైర్మన్ గుత్తుల రాజీనామా

విశాలాంధ్ర - కాజులూరు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తన పదవులకి రాజీనామా చేస్తున్నట్లు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గుత్తుల బుల్లి రాజు తెలిపారు. సోమవారం మండలంలోని గొల్లపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో జిల్లా పరిషత్ చైర్మన్ గా ప్రజలకు ఎనలేని సేవలు చేశామని ఇప్పుడు ఆ పరిస్థితి లేదు అన్నారు. తన భార్య గుత్తుల సత్య దేవి జడ్పిటిసిగా ప్రజలకు ఎనలేని సేవ చేశారని అన్నారు. వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం తనకు రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించిందని, అంతేకాకుండా మండల వ్యవసాయ సలహా సంఘం కమిటీ చైర్మన్గా నియమించిందన్నారు. కేవలం పేరుకే పదవులు తప్ప ఏ విధమైన నిధులు ఇవ్వట్లేదని, దీంతో ప్రజలకు న్యాయం చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో మనస్థాపం చెందిన గుత్తుల బుల్లి రాజు ఆయన భార్య సత్య దేవి ఇరువురు వైఎస్ఆర్సిపి పార్టీకి తమ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

16న కల్యాణోత్సవం

విశాలాంధ్ర - కాకినాడ : భక్తుల అభీష్టానికి అనుగుణంగా లోకకల్యాణార్థం ఈ నెల 14 నుంచి 16వ తేదీ వరకు జిల్లా కేంద్రం కాకినాడ కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి పేరిట అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలకు వేదిక కానుందని సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి చెప్పారు. సోమవారం సాయంత్రం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కాకినాడ సాంబమూర్తినగర్‌లో పూర్తి రాతికట్టడంతో నిర్మించిన శ్రీశ్రీ వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయానికి ఈ నెల 14వ తేదీన విగ్రహప్రతిష్ట చేయనున్నట్లు చెప్పారు. ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు పర్యవేక్షణలో వైష్ణవ సాంప్రదాయం ప్రకారం పురోహితులు, పండితుల సమక్షంలో బుధవారం ఉదయం 10.58 నిమిషాలకు ఈ కార్యక్రమాన్ని అత్యంత వేడుకగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రూ.4 కోట్లు వెచ్చించి ఆ మొత్తం సొమ్మును ఎలాంటి విరాళాలు వసూళ్ళు చేయకుండా తన కుటుంబంద్వారానే సమకూర్చి పూర్తి రాతికట్టడంతో ఈ నిర్మాణాన్ని పూర్తి చేసినట్టు ఎమ్మెల్యే చంద్రశేఖరరెడ్డి చెప్పారు.

16న కల్యాణోత్సవం : ఈ నెల 16వ తేదీ సాయంత్రం 5 గంటలకు కాకినాడ రంగరాయ వైద్యకళాశాల గ్రౌండ్స్‌లో శ్రీ శ్రీనివాస దివ్యకళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వేడుకగా నిర్వహించనున్నట్టు చెప్పారు. సుమారు 30వేల మందికి పైగా భక్తులు కల్యాణాన్ని వీక్షించేలా ఏర్పాట్లు చేస్తున్నట్టు ఎమ్మెల్యే ద్వారంపూడి చెప్పారు. సమావేశంలో త్రిపురసుందరి ఆలయ కమిటీ మాజీ ఛైర్మన్ జొన్నాడ చినబాబు ఉన్నారు.

బెల్లపు ఊట ధ్వంసం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ యస్.శ్రీధర్, ఆదేశాల మేరకు రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో నాటు సారాను నిర్మూలించేందుకుగాను కొత్తపేట సబ్-డివిజన్, డిఎస్పి, కెవి రమణ పర్యవేక్షణలో రావులపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఆత్రేయపురం పోలీస్ స్టేషన్ పరిధిలో, పులిదిండి గ్రామం గోదావరి నది పరీవాహక ప్రాంతం, ఇసుక ర్యాంపు వద్ద నాటు సారా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించారు. ఆత్రేయపురం పోలీస్ స్టేషన్, సబ్-ఇన్స్పెక్టర్ యస్ శ్రీనివాసు వారి సిబ్బందితో ఈ దాడులు చేపట్టారు. సారా బట్టీలను ధ్వంసం చేసి అక్కడ నాటు సారా తయారు చేయుటకు నిల్వ చేసిన 800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు.

అగ్నిప్రమాదంలో ఇళ్ళు దగ్ధం

విశాలాంధ్ర - పి గన్నవరం : పి గన్నవరం మండలం పోతవరం గ్రామంలో సోమవారం తెల్లవారు జామున జరిగిన అగ్నిప్రమాదంలో పెద్దిమేని మంగాయమ్మ, పెద్దిమేని శ్రీనివాసరావులకు చెందిన ఇళ్లు కాలి బూడిదయ్యాయి. ఈప్రమాదం షార్ట్ సర్క్యూట్ వలన జరిగిందని తెల్లవారు జామున జరగడంతో ఇల్లు, ఇంట్లోని దుస్తులు, వంట సామాగ్రి మొత్తం కాలిపోయాయని కట్టుబట్టలతో మిగిలామని బాధితులు వాపోయారు. ఈ ప్రమాదంలో ఒక లక్ష రూపాయల నగదు, రెండు కాసుల బంగారం, రెండు బీరువాలు, లక్ష రూపాయల విలువైన ప్లంబింగ్ మెషిన్ అగ్నికి ఆహుతి అయ్యాయి. విషయం తెలిసిన వెంటనే సోమవారం జనసేన పార్టీ పి గన్నవరం ఇంచార్జ్ గిడ్డి సత్యనారాయణ అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని సందర్శించి బాధితులను కలుసుకుని ప్రమాదానికి కారణాలు తెలుసుకున్నారు. తనవంతు సహాయంగా ఒక్కొక్కరికి పదివేలురూపాయలు, ఇరువై ఐదు కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో పి గన్నవరం ఎంపిపి నాగలక్ష్మి, జనసేన మండల ప్రెసిడెంట్ ఎస్ సత్యనారాయణ, టి. వెంకటేష్, డి. రాంబాబు, టి. శ్రీనివాస్, బి. తాతాజీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ప్రారంభం

విశాలాంధ్ర - గోకవరం: గోకవరం మండలం గుమ్మళ్ళదొడ్డి గ్రామంలో కమ్యూనిటీ పారామెడిక్స్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్ కెళ్ళ జ్యోతి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ను సోమవారం జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా బళ్ళా శ్రీనివాసరావు మాట్లాడుతూ పీఎంపీలు గ్రామాల్లో ప్రజలతో మమేకమై పరిధి మించకుండా ప్రథమ చికిత్స లు మాత్రమే అందించాలని అన్నారు. జిల్లా కోశాధికారి పీ చిన్ని,శెరకణం మురళీ, మండల అధ్యక్షులు ఎమ్ నాగేశ్వరరావు, గంటి వెంకటేష్,కిరణ్, బి. బూరిబాబు,వేగి ప్రసాద్ గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

500 రోజుకు చేరుకున్న అన్నా కాంటీన్

విశాలాంధ్ర - అమలాపురం : దివంగత లోక్ సభాపతి జిఎంసి బాలయోగి తనయుడు అమలాపురం పార్లమెంట్ ఇన్‌చార్జి జిఎం హరీష్ బాలయోగి ఆధ్వర్యంలో 500 రోజులుగా స్థానిక ముమ్మిడివరం గేట్ సెంటర్‌లో అన్నార్తులను ఆదుకుంటున్నారు. ఉచితంగా ఆయన అందిస్తున్నారు. 500 రోజు సందర్భంగా సోమవారం జరిగిన కార్యక్రమంలో హరీష్ బాలయోగితో పాటు, మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, మెట్ల రమణబాబు, అల్లాడ స్వామి నాయుడు, చిక్కాల గణేష్, పెచ్చేట్టి విజయ లక్ష్మీ, వాసంశెట్టి సత్యం, గంధం పల్లంరాజు, బత్తుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.